గురువుమాటని జవదాటని ఆ శిష్యుడు చేసిన ఘోరం!

# గురుశిష్యులు

వసుంధర కథ

మన సంస్కృతిలో గురువుకు ప్రముఖ స్థానముంది. అర్జునుడు భారత వీరుడయ్యాడంటే అది గురువు ద్రోణుడి అభిమానమే! గాంధీ అభిమానం నెహ్రూని భారత ప్రధానిగా చేసిందంటే కాదనేవారెవరు? జనతాపార్టీ మహాశక్తిమంతురాలైన ఇందిరాగాంధీని పదవీచ్యుతురాలిని చేయడంలో జయప్రకాష్ పాత్ర మరువగలమా?

మన సంస్కృతి అంటూ నేను రాజకీయాలగురించి చెబుతున్నానుకదూ! అందులో తప్పులేదు. మన సంస్కృతి పూర్తిగా రాజకీయాలలో ముడివడి వుంది. వృత్తివిద్యలమంచి లలిత కళలదాకా, వ్యవసాయంనుంచి శాస్త్ర విజ్ఞానందాకా మన సంస్కృతిలో రాజకీయాలకు మాత్రమే చోటుంది.

మౌలికంగా కాకపోయినా కాలానుగుణంగా సంస్కృతికి మార్పులు సహజం. ఉదాహరణకు పైన నేనిచ్చిన ఉదాహరణలలో గురువు అభిమానానికి సమర్ధత కూడా తోడుకాగా ఆయా వ్యక్తులో, సంస్థలో పైకి రావడం జరిగింది. అప్పుడు సమర్ధతకు వివిదాస్పదంకాని నిర్వచనమూ వుండేది.

ఇప్పుడు సమర్ధతకు నిర్వచనం మారింది గురువు ఆశీర్వాదం సమర్ధతమ మరపింపజేస్తోంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఏకలవ్యుడిలా ఓ గురువును మనసులో వుంచుకుని ఆరాధిస్తూ నేను రాజకీయాలో పైకి వచ్చి చెప్పుకోతగ్గ స్థానం చేరుకున్నాను. అది సామాన్య విశేషం కాదు. అందుకే మరింత పైకి పోవాలన్నా, ఉన్నస్థానాన్ని మరికొంతకాలం నిలబెట్టుకోవాలన్నా అది వాకంత సులభం కాదు.



మన సంస్కృతిలో మనసుకు విలువ లేదు. అందుకే మనసారా ప్రేమించిన ఏకలవ్యునినుంచి ద్రోణుడు బొటన వ్రేలు తీసుకున్నాడు. ఇప్పుడెవరినైనా నేను గురువుగా స్వీకరిస్తే తన అర్జునుడికోసం ఆయన నా బొటనవ్రేలుకాదు — తలనే అడుగుతాడు. అలా వుంది నా పరిస్థితి!

కానీ గురువులేనిదే నాకు భవిష్యత్తుండదే!

బాగా ఆలోచించేక కాలానుగుణంగా మారుతున్న సంస్కృతిలోని ముఖ్య విశేషం మరొకటి నాకు స్ఫురించింది. పూర్వపు గురువులు శిష్యులకు శిక్షణనిచ్చేవారు. ప్రోత్సహించేవారు. పదవు వారికి వదిలిపెట్టేవారు. ద్రోణుడు, గాంధీ, జయప్రకాష్ అలాంటివారే!

కానీ — పేర్లెందుకు — ఇప్పుడు గురువులు తాము పదవుల్లో వుంటూ శిష్యులను స్వీకరిస్తున్నారు. అలాంటి గురువుని నేనెందుకు కాకూడదు అని తోచింది నాకు. వెంటనే శిష్యుడికోసం అన్వేషణ ప్రారంభించాను.

కనీసం రెండు హత్యలుచేసి వుండాలి. ఒక్కసారికూడా జైలుకి వెళ్లి వుండకూడదు. నోటికొచ్చినట్లు వాగుతూండాలి. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు మారుపేరు కావాలి. ప్రజల్లో చెడ్డపేరు వుండాలి.

అలాంటివాడినే నేను శిష్యుడిగా స్వీకరించాలనుకున్నాను. ఎందుకంటే మానవత్వంగల మనిషికి విచక్షణేతప్ప, విశ్వాసం వుండదు. అలాంటివారివల్ల రాజకీయ నాయకులకు ప్రయోజనముండదు. వాళ్లకు విశ్వాసం కావాలి. విశ్వాసాన్నొక గొప్ప లక్షణంగా చెప్పినా — అది జంతువులకే శోభిస్తుంది!

కుక్కకు విశ్వాసముంది. అది అరుస్తుంది. కరుస్తుంది. యజమానినీ, అతడి ఆస్తినీ రక్షించడానికి ప్రాణాలనిస్తుంది. యజమాని మంచి చెడ్డలతో దానికి నిమిత్తం లేదు. అలాంటి మనిషికోసం నేను వెతుకుతుంటే నాకు దొరికాడు వీరయ్య.

వీరయ్యకు ముప్పై ఏళ్లు. దృఢంగా వుంటాడు. ఆత్మరక్షణ చేసుకోగల శక్తిసామర్థ్యాలున్నాయి. ఆత్మరక్షణావసరం కలిగించే మాటలు, చేతలుకూడా వున్నాయి. అతడు పోలీసులతో దురుసుగా మాట్లాడతాడు. పోలీసుల్ని మంచి చేసుకొనే అవసరమున్న వ్యాపారాలు చేస్తాడు.

ఇంతకంటే ఎక్కువగా వీరయ్యగురించి చెప్పను. నేను తమ గురించే చెబుతున్నామని చాలామంది రాజకీయ నాయకులు భుజాలు తడుముకునే ప్రమాదముంది.

వీరయ్యకోసం నేనొక్కడినేకాదు. చాలా మంది ప్రయత్నించారు. కానీ వీరయ్య వాళ్లను తిప్పికొట్టాడు. అదీకాక రోజురోజుకీ ప్రజల్లో అతడికి చెడ్డపేరు పెరిగిపోతోంది. నాకుమాత్రం అదే ఆకర్షణ అవుతోంది.

బుద్ధుడి కథ విని రాజకీయ పండితులు తెలుసుకున్న పరమ సత్యమొకటుంది. ఆయన ఎన్ని మంచిపనులు చేసినా — అంగులిమాలుడిని శిష్యుడిగా స్వీకరించడానికే గొప్ప ప్రచారం లభించింది. మన రాజకీయ నాయకులు చాలామంది చంబల్ లోయవైపు చూడ్డానికదే కారణమేమో!

వీరయ్య తలబిరుసుతో, నోటి దురుసుతో తప్పులుచేస్తూ రాజకీయవాదుల్ని నిర్లక్ష్యం చేసి చివరకు వాళ్లు పన్నిన వలలో చిక్కుకుని ఒక మానభంగం కేసులో నమోదయ్యాడు. కోర్టులో ఆ కేసు విచారణ జరుగుతుంటే అతగాడి ఆగడాలొకటొక్కటిగా బయటపడి ఇంతకాలం మనకు తెలిసినదింతేనా — అంటూ జనాలు ముక్కుమీద వేళ్లేసుకున్నారు.

నాకొక అంగులిమాలుడు దొరికాడు. వీరయ్య నా శిష్యుడైతే రాజకీయాల్లో నాకెదురుండదు.

నేను వీరయ్యను కలుసుకున్నాను.

ఈ రోజుల్లో నాలుగు డబ్బులు వెనకేయాలన్నా, వెనకేసుకున్న డబ్బులు కాపాడుకోవాలన్నా, వెధవ పనులు చేస్తూ ప్రశాంతంగా బ్రతకాలన్నా రాజకీయాలు అవసరం. ఆ విషయ వీరయ్య బుర్రకెక్కేలా చెప్పాను. అతడు నా శిష్యుడు కావడానికి అంగీకరించాడు.

మానభంగం పొందిన అమ్మాయిలో వున్నట్లుండి పరివర్తన వచ్చింది. ఆమెకు వీరయ్య అన్నలా సాయపడుతూండేవాడు. కొందరు కుట్రదారులామెను సర్వనాశనం చేస్తామని బెదిరించారు. ఆమె వీరయ్యపై తప్పుడు ఆరోపణ చేసింది. నిజం చెప్పడానికామె కోర్టు రక్షణను కోరింది.

ఆ కేసు విచారణలో వీరయ్య మహానుభావుడు, ఆర్తత్రాణ పరాయణుడుగా మారుతున్నాడు. వీరయ్య సుగుణాలు పత్రికల మొదటి పేజీలోకి వచ్చే ఏర్పాటు చేశాను. అంతమాత్రాన జనాలు వాటిని నమ్మలేదు. వీరయ్య ఆర్తత్రాణ పరాయణుడేమిటని నవ్వుకున్నారు. మన వ్యవస్థని తిట్టుకున్నారు. రాజకీయవాదుల్ని, జర్నలిస్టుల్ని, న్యాయస్థానాల్ని దుమ్మెత్తిపోశారు.

ఇవన్నీ నాకు అలవాటే! విమర్శలో మన ప్రజలు తమకు తామే సాటి. అయితే తెలివిని ప్రదర్శించడానికే తప్ప ఉపయోగించుకుందుకు విమర్శను చేపట్టరు మన ప్రజలు. ఆ విషయం నాకు తెలుసు.

చివరకు నేననుకున్న మంచి సమయం వచ్చింది.

కేసు ప్రమాదకరమైన దారికి మళ్లడంవల్ల మధ్యలోనే న్యాయస్థానంనుంచి తప్పించారు కొందరు. వీరయ్య కోర్టు మచ్చలేకుండా బయటపడ్డాడు. అప్పుడతడు కొందరు జర్నలిస్టుల్ని పిలిచి వారి సమక్షంలో న్యాయం ముందు అన్యాయం నిలువదని వాకిప్పుడర్థమైంది. అయితే కొంతకాలం నేను మానసిక వ్యథకు గురయ్యాను. అందుక్కారణంవా తప్పులే! ధర్మరాజంతటివాడు చిన్న అబద్ధ

## పాపం... బల్లులు!



జోధ్‌పూర్‌లో 17 సంవత్సరాల దినేష్ సాగర్ అనే కుర్రాడికి ఓ వింత అలవాటు వుంది. అతడు ఐదు సంవత్సరాల క్రితం — గోడమీద పాకే బల్లిని తమాషాగా తిన్నాడట! అదొక రకమైన 'థ్రిల్'ను ఇవ్వడంతో అప్పటినుంచి రోజుకు 10నుంచి 15దాకా బల్లుల్ని పట్టుకుని తింటున్నాడీ సాగర్! మొన్నీమధ్యన అతడినో పాముకరిచి — వెంటనే అదే చచ్చిపోయిందట! దాంతో ప్రస్తుతం అతడి కుటుంబసభ్యులెవరూ అతనితో కూర్చుని అన్నం తినడంలేదు! ఆ ప్రాంతంలోని ప్రజలంతా అతడ్ని ఓ వింత పశువులా చూస్తున్నారట — పాపం సాగర్!

— జూపిటర్

మాడినందుకు నరకానికివెళ్లాడు. నేనెంత? తెలిసో తెలియకో నేను చాలా తప్పులేచేసి వుంటాను. అన్నింట్లోకీ పెద్ద తప్పు — ఇంతకాలం నేనువాగురించే, నా కోసమే జీవించాను. ఇకమీదట ప్రజాసేవ చేస్తూ నా జీవితాన్ని సార్థకం చేసుకోదలిచాను. రాజకీయాలంటే నాకు సదభిప్రాయం లేదు. కానీ నెహ్రూగారు రాజకీయవాదికాదా, ప్రకాశంగారు రాజకీయవాదికాదా, ఇప్పుడు మన నరసింహారావుగారు రాజకీయవాదికాదా ? రాజకీయాల్లోనూ అలాంటి మహానుభావు లు బోలెడుమంది వుంటారు. అలాంటివారి నే గురువుగా స్వీకరించి ప్రజాసేవ చేస్తాను'' అన్నాడు.

ఆ మహానుభావుల్లో నేనొకని వీరయ్య చెప్పాడు.

అతడలా నా పేరు చెప్పడం నాకు మచ్చ అవుతుంది. అందుకే అందమైన ఆడపిల్ల ముఖంమీద నల్లని మచ్చ వుంటే అదామె అందాన్ని పెంచి బ్యూటీస్పాట్ అవుతుంది. గ్లామర్‌లో రాజకీయవాదులు ఆడపిల్లల్ని మించారు. అందువల్ల మీకు బ్యూటీస్పాటు లు అవసరంకూడా! వీరయ్యను నేను బ్యూటీస్పాట్‌గా స్వీకరించదల్చాను.

పలువురు ప్రముఖులముందు ఒక సమా వేశంలో నేను వీరయ్యను శిష్యుడిగా స్వీకరిం చాను. "వీరయ్యకెలాంటి పేరుందో నాకు తెలుసు. కానీ అతడెలాంటివాడోనాకు తెలు సు. అతడు పాగ్రతాగడు. సారాయేం కర్మ — కాఫీ, టీలుకూడా తాగడు. పరాయి ఆడదానివంక కన్నెత్తి చూడడదు.." అం టూ అతడి గురించి చెప్పాను.

ఒక ప్రొఫెసరు తాగడంటే ఎవరూ పట్టించుకోరు. కానీ గూండాలో, సినిమా యాక్టర్లో, రాజకీయవాదులో తాగరంటే జనానికదో పెద్ద ఆకర్షణ. అందుకని ఆయా తెగలవాళ్లందరికీ అలా చెప్పుకోవడం పెద్ద ఫాషనయింది.

మామూలుగా వీరయ్య చెయిన్ స్మోకరు పల్లిగ్గా తాగేవాడు.

ఇప్పుడు నా మాటమీద నిజంగానే అవి మానేశాడు. గురికుదరాలికానీ ఇలాంటివాళ్లే మనం గీసిన గీటు దాటరు. కట్టుకున్న పెళ్లాన్నైనా అనుమానించవచ్చు.కానీ వీళ్లను మాత్రం పూర్తిగా నమ్మవచ్చు.

వీరయ్య నా శిష్యుడైన ఆర్నెల్లకు నేనతడి కి నా చెల్లెల్నిచ్చి పెళ్లిచేశాను.

ఈ చెల్లెలు నా అసలు చెల్లెలుకాదు. నా అసలు చెల్లెలు కులంతక్కువవాణ్ని ప్రేమి స్తే నానారభస చేసి సమాజంలో కాస్త పెద్దపేరు తెచ్చుకున్నాను. అయితే యేం — ఆ పెళ్లినాపి నా చెల్లెలికి నా కులంవాడితోనే పెళ్లిచేశాను. అప్పుడే నేనీ చెల్లెల్ని తెచ్చుకు న్నాను. దూరపు బంధువుల్లో లేని వాళ్లపిల్ల, అనాథ. ఈమెకూ నాకూ ఉన్న అన్నాచెల్లెళ్ల బంధాన్ని పత్రికల్లో వచ్చేలా చూశాను. ఏ ముఖ్య సమావేశంలోనో ప్రముఖులున్నప్పు డు నా చెల్లెలికి పుట్టినరోజో, మరేదో కల్పించుకుని సారీ చెప్పి మధ్యలో వెళ్లిపోతుం డేవాడిని. అలా పదేళ్ల బిల్డప్ తరువాత ఈ రోజు దానికి వీరయ్యతో పెళ్లి. వీరయ్య నా కులంవాడుకాదు. అందుకని గతంలో నాకైదై

నా మచ్చ వుంటే ఇక్కడ పోయింది. కులాంతర వివాహం కోసమే దాన్ని తెచ్చుకొచ్చాను కాబట్టి పదేళ్ల నా శ్రమ ఈ విధంగా ఫలించింది.

నా అంతటివాడు చెల్లెల్నిచ్చి పెళ్లిచేయడంతో రాజకీయవాదులకు మా అనుబంధం తెలిసింది. జనాలకి వీరయ్య మంచివాడేనన్న అనుమానం కలిగింది.

వీరయ్య నాకు నేననుకున్నలాంటి శిష్యుడే అయ్యాడు. కుక్కలాంటి విశ్వాసం నాపట్ల చూపుతున్నాడు. ఎవరేం చెప్పినా వినడు. నాకోసం ప్రాణాలకైనా తెగిస్తాడు. అతడికి మంచి చెడ్డలగురించి తెలియదు. నేను చెప్పింది మంచి,వద్దన్నది చెడ్డ!

ఆ విధంగా ఐదేళ్లలో నేను రాజకీయాల్లో చాలా ఎత్తు ఎదిగాను.

చాలా విషయాల్లో నేను జాగ్రత్తగా వున్నప్పటికీ స్త్రీ విషయంలో చాలా నేనుడిని. ప్రమాదం లేకుండా కొందరినందుకు ఎన్నుకున్నాను. అలాంటివారిలో లావణ్య ఒకతె. ఆమె అంటే మోజుతోపాటు ప్రేమకూడా వుంది నాకు. కానీ ఒకసారి నేను వీరయ్యనామెతో చూడకూడని స్థితిలో చూసి ఆవేదన చెంది ఆమెనేమీ అనలేక వీరయ్యనే చాటుగా పిలిచి "శ్రీకృష్ణుడు రాజకీయ చతురుడైనా స్త్రీలోలుడు కావడం వల్ల సలహాదారుగానే మిగిలిపోయాడు. ఏకపత్నీవ్రతాన్ని నమ్మిన రాముడు ఇప్పటికీ రాజకీయాల్ని శాసిస్తున్నాడు. నీకు స్త్రీలోలత తగదు" అని హెచ్చరించాను.

"మరి నీ విషయం?" అన్నాడు వీరయ్య

అది సందేహమేకానీ ఎదిరింపుకాదని నాకు తెలుసు. అందుకే తాపీగా "నా భార్య పోయింది. మళ్లీ వివాహం చేసుకోలేదు. ఇలాంటివి చాటుగా తప్పుకాదు" అన్నాను.

నా శిష్యుడికి నా మాట వేదమని నా నమ్మకం. అందుకే లావణ్య విషయంలో నేను నిశ్చింతగా వున్నాను. కానీ మరోసారి వాళ్లిద్దరూ నా కళ్లబడ్డారు. ఈ సారి నేను కలవరపడ్డాను. నా శిష్యుడొక ఆడదానికోసం నా మాటను జవదాటాడా?

"కంగారుపడకు గురూ! గంటక్రితమే నా భార్యపోయింది. ఇంకా ఎవరికీ తెలియదు. ఒక్కసారిక్కడకొచ్చి — పొద్దున్నే వెళ్లి మిగతా తతంగాలు చూద్దామనుకున్నాను" అన్నాడు వీరయ్య తనకు తెలిసి పద్ధతిలో వినయంగా.

అర్థమయింది నాకు. లావణ్యకోసం వీరయ్య తన పెళ్లాన్ని చంపేశాడు. అయితేయేం — నా మాట జవదాటలేదు. అప్పుడు బాగుందని అతడిని పంపేసి నేనులావణ్యతో గడిపాను. తెల్లారే సరికి నా ప్రియతమ సోదరికోసం కన్నీళ్లు కార్చాలిగా! మా గురుశిష్య సంబంధం దేశ భవిష్యత్తుని నిర్ణయించే స్థాయికి చేరుకుందన్న గట్టి నమ్మకం అప్పుడే కలగడంవల్ల ఆ సంతోషాన్ని కన్నీళ్లుకార్చేస్థాయి మారడానికి తెల్లవారే దాకా వ్యవధి కావాలి నాకు...

☆ ★ ☆